ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

వార్త న్యూస్ యాప్ డౌన్లోడ్ చేసుకోండి
DOWNLOAD
: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

11-08-2025, సోమవారం

## తెలంగాణలోని ఈ 11 జిల్లాలకు ఎల్లో అలర్ట్




.వచ్చే రెండు మూడు రోజుల పాటు తెలంగాణలో భారీ వర్షాలు

.తూర్పుఈశాన్య దిశగా ఏర్పడిన ఋతుపవన ద్రోణి ప్రభావం ఇప్పటికీ కొనసాగుతోంది

.గంటకు 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు

.ముఖ్యంగా ట్రాఫిక్ దెబ్బతినే ప్రమాదం ఉంది

.పంటలకు నష్టం కలిగే అవకాశం ఉంది.

**హైదరాబాద్,ఆగస్టు 11:** హైదరాబాద్ వాతావరణ కేంద్రం తాజాగా కీలక హెచ్చరిక జారీ చేసింది.వచ్చే రెండు మూడు రోజుల పాటు తెలంగాణలో భారీవర్షాలు కురిసే సూచనలు కనిపిస్తున్నాయి.రాష్ట్ర వ్యాప్తంగా ఉరుములు,మెరుపులతో కూడినవర్షాలు పడేఅవకాశంఉందనితెలిపింది.తూర్పు ఈశాన్య దిశగాఏర్పడిన ఋతుపవన ద్రోణిప్రభావం ఇప్పటికీ కొనసాగుతోంది.ఇది అరుణాచల్ ప్రదేశ్ వరకు వ్యాపించిందని అధికారులు పేర్కొన్నారు.ఈ ప్రభావంతో వర్షాలు తెలంగాణలో కొనసాగే అవకాశం ఉంది.అంతేకాదు, ఉత్తర అంతర్గత కర్ణాటకపై ఉపరితల ఆవర్తనం5.8కిలో మీటర్ల ఎత్తులో కొనసాగుతోందని వాతావరణ కేంద్రం వెల్లడించింది.ఆగస్టు 13న వాయువ్య మరియు పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది.దీనివల్ల వర్షాల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉంది.ఎల్లో అలర్ట్: ఈ జిల్లాల్లో జాగ్రత్త అవసరం తెలంగాణలోని 11 జిల్లాల్లో వర్ష భయం ఎక్కువగాఉంది.ఇవే:ఆదిలాబాద్.కొమరంభీమ్ఆసిఫాబాద్.సిద్దిపేట. యాదాద్రిభువనగిరి.రంగారెడ్డి.హైదరాబాద్.మేడ్చల్,మల్కాజ్గిరి.వికారాబాద్.సంగారెడ్డి.మెదక్.కామారెడ్డి.ఉరుములు,మెరుపులు,ఈదురుగాలులకు అవకాశం వర్షాలు సాధారణంగా ఉండేలా కనిపించకపోవచ్చు.గంటకు 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీసేఅవకాశంఉంది.వానతో పాటు ఉరుములు,మెరుపులు ఉండబోతున్నాయని వాతావరణ శాఖ పేర్కొంది.ఇదిలా ఉంటే,వర్షపాతం పెరగబోతున్న నేపథ్యంలో జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచనలు వెలువడ్డాయి.ప్రజలకు ముందస్తు సమాచారం ఇవ్వాలని,పాత మరియు నీటి మునిగే ప్రాంతాల్లో జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.నగరంలోనూ వర్షబీభత్సానికి అవకాశం హైదరాబాద్ సహా చుట్టుపక్కల జిల్లాల్లో కూడా వర్ష ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉంది.ముఖ్యంగా ట్రాఫిక్ దెబ్బతినేప్రమాదంఉంది.లోతట్టు ప్రాంతాల్లో నీరు చేరే అవకాశం ఉంది.ఈ వర్షాల సమయంలో ప్రజలు కొంత జాగ్రత్తగా ఉండాలి.అవసరం లేకుండా బయటకు వెళ్లకూడదని అధికారులు హెచ్చరిస్తున్నారు.సెల్‌ఫోన్లు,ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను తడిపేయకుండా చూసుకోవాలి.విద్యుత్ పోకడల విషయంలో జాగ్రత్త వహించాలి.పల్లె ప్రాంతాల్లో ఆహార, రవాణా సమస్యలు.




## ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియాలో ఉద్యోగాలు!

**న్యూఢిల్లీ, ఆగస్టు11:** ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియామళ్లీ మంచి అవకాశాన్ని తీసుకొచ్చింది.దేశవ్యాప్తంగా ఉన్న వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న జూనియర్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది.మొత్తం 976 పోస్టులు ఉన్నాయి.అర్హతలు కలిగిన అభ్యర్థులు ఆగస్టు 28,2025 నుండి దరఖాస్తు చేసుకోవచ్చు.అప్లికేషన్ విండో సెప్టెంబర్ 27,2025 వరకు ఓపెన్ ఉంటుంది.ఏఏ విభాగాల్లో ఖాళీలు ఉన్నాయంటే.ఈ నోటిఫికేషన్ కింద జూనియర్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు ఈవిభాగాల్లో ఉన్నాయి:ఆర్కిటెక్చర్–11 పోస్టులు.సివిల్ ఇంజినీరింగ్–199 పోస్టులు.ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్–208పోస్టులు.ఎలక్ట్రానిక్స్–527పోస్టులు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ–31 పోస్టులు.ఈమొత్తం పోస్టులు కలిపితే976.ఏఅర్హత ఉండాలి?జూనియర్ ఎగ్జిక్యూటివ్ పోస్టులకోసం అప్లైచేయాలంటే.సంబంధిత విభాగంలో ఇంజినీరింగ్ డిగ్రీఉండాలి.ఆర్కిటెక్చర్, సివిల్,ఎలక్ట్రికల్,ఎలక్ట్రానిక్స్,ఐటీ–ఏ విభాగంలో అప్లై చేస్తున్నారో,ఆ డిగ్రీ తప్పనిసరిగా ఉండాలి.కొంతవరకూ ప్రాక్టికల్ అనుభవం ఉంటే అది ప్లస్ పాయింట్ అవుతుంది.వయోపరిమితి ఎం?సాధారణ అభ్యర్థులకు గరిష వయస్సు 27 ఏళ్లు (సెప్టెంబర్ 27,2025 నాటికి).అభ్యర్థులకు–5 సంవత్సరాల సడలింపు అభ్యర్థులకు–3 సంవత్సరాల సడలింపు,అభ్యర్థులకు–10 సంవత్సరాల సడలింపు వయోపరిమితిపై సడలింపులు ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ఉంటాయి.దరఖాస్తు ఎలా చేయాలి? ఆన్‌లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తు చేయాలి.ఆగస్టు28 నుంచి సెప్టెంబర్27 వరకు అప్లికేషన్ అందుబాటులో ఉంటుంది. >>2



## ఫాతిమా కాలేజ్ అందుకే కూల్చలేదు - భట్టి

**హైదరాబాద్, ఆగస్టు11:** అధినేత అసదుద్దీన్ ఒవైసీకి చెందిన ఫాతిమా కాలేజీ ఫ్రీ టెర్రస్ ల్యాండ్ పరిధిలో ఉన్నప్పటికీ,దాన్నికూల్చక పోవడంపై తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పందించారు.కొంతమంది ఈ విషయంపై మతం రంగు పూసితప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు.మానవీయ కోణంలోనే ఆ కాలేజీని కూల్చలేదని ఆయన స్పష్టం చేశారు.పేద విద్యార్థులకు మంచి జరుగుతున్న చోటకల్పించు కోవడం సరికాదని,అలాంటి విషయాలను విడిచి పెట్టాలని భట్టి అభిప్రాయపడారు.మూసీ సుందరీకరణపై ప్రభుత్వకార్యాచరణ ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మూసీ >>2

## నిబంధనలకు విరుద్ధంగా పోలింగ్ కేంద్రాలు



**విజయవాడ, ఆగస్టు11:** పులివెందుల జెడ్పీటీసీ ఉపఎన్నికల్లో టీడీపీ అరాచకాలు,ప్రభుత్వఅధికార దుర్వినియోగం,నిబంధనలకు విరుద్ధంగా పోలింగ్ కేంద్రాలమార్పు,ఏకపక్షంగా వ్యవహరిస్తున్నపోలీస్ యంత్రాంగం వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ విజయవాడ లోని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్నిని కలిసి వైయస్ఆర్సీపీ ప్రతినిధి బృందం ఫిర్యాదు చేసింది.ఎన్నికల కమిషన్ వెంటనే ఈ అంశాలపై విచారణ జరిపి, తప్పు చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరింది.పులివెందులలో నిష్పక్షపాతంగా ఎన్నికలనునిర్వహించి,ప్రజాస్వామ్య విలువలను కాపాడాలనివిజప్తిచేసింది.అనంతరం వైయస్ ఆర్సీ పీతాడేపల్లి కేంద్రకార్యాలయంలో ఎమ్మెల్సీ లేళ్ళఅప్పిరెడ్డి దీనికి సంబంధించిన వివరాలను మీడియాకు వెల్లడించారు.దేశం మొత్తం పులివెందులజెడ్పీటీసీ ఉపఎన్నికల నిర్వహణపై ఆసక్తితో చూస్తున్నారు. పులివెందులలో అధికార తెలుగుదేశం పార్టీ,వారికి అండగా నిలిచిన పోలీస్ యంత్రాంగం చేస్తున్న అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారు.కేవలం 10,600ఓట్లు పోలయ్యే ఒక చిన్న జెడ్పీటీసీ ఉపఎన్నికకు సంబంధించి దొడ్డిదోవన గెలిచేందుకు తెలుగుదేశం పార్టీబహిరంగంగా అన్నివిలువలను వదిలేసి,మొత్తం అధికార యంత్రాంగాన్ని తన చెప్పుచేతల్లో పెట్టుకుని,మొత్తం పోలీస్ యంత్రాంగాన్ని తనపార్టీ ప్రయోజనాల కోసం వాడుకుంటూ,శాయశక్తులా ఈఎన్నికల్లో ఏదో ఒక విధంగా గెలవాలని చేస్తున్న దుశ్చర్యలు బహుశాదేశంలోనే ఎక్కడా ఎవరూ చూసి ఉండరు.వైయస్ఆర్సీపీ నాయకులను తప్పుడు కేసుల్లో పెట్టి,ఎన్నికల ప్రచారానికి వెళ్ళనివ్వకుండా బైండోవర్ >>2

## ఆగస్టు 27 నుంచి 50 శాతం సుంకాలు చెల్లించక తప్పదా?



**న్యూఢిల్లీ,ఆగస్టు 11:** రష్యా తో చమురు వ్యాపారం చేయకూడదని.దాని ద్వారా ఆ దేశం ఉక్రెయిన్‌తో యుద్ధం మానేసేలా చేయాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత్ పై వత్తిడి తీసుకువచ్చారు.24 గంటలు టైమ్ ఇచ్చి.తన మాట వినకపోతే అప్పటికే విధించిన 25 శాతం సుంకాలతో పాటూ అదనంగా మరో 25శాతం విధిస్తామని బెదిరించారు.అయితే భారత్. ట్రంప్ మాట వినలేదు.ఎవరితో వాణిజ్యం చేయాలనేది తమకు బాగాతెలుసునని ధీటుగా సమాధానం చెప్పింది.దీంతో ట్రంప్..ఇండియాపై 50 శాతం సుంకాలతో విరుచుకుపడ్డారు.ఇవి ఆగస్టు 27 నుంచి అమలు అవుతాయని చెప్పారు. కొనసాగుతున్న బ్రిక్స్ దేశాలు..అమెరికా మధ్య వాణిజ్య యుద్ధం. అప్పుడే అదేరోజు మొదైలంది ప్రపంచ వాణిజ్య యుద్ధం.అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఒక వైపు, బ్రిక్స్ దేశాలు మరోవైపు అయిపోయాయి.బ్రిక్స్ దేశాల ఆటలు సాగవని..డాలర్ తో పాటూ అమెరికా పతనం కానివ్వనని ట్రంప్ అంటున్నారు. మరోవైపు అమెరికా ఆధిపత్యం ఇక చెల్లదని బ్రిక్స్ దేశాలు చెబుతున్నాయి.అదనపు సుంకాలతో అమెరికా అధ్యక్షుడు అన్యాయంగా,అసమంజసంగా ప్రవర్తిస్తున్నారని భారత్ ఆరోపించింది.దీనికి రష్యా వత్తాసు పలికింది.దాంతో పాటూ ఇండియాకు శత్రువు అయిన చైనా కూడా ఈసారి మద్దతు పలికింది.ఈ నేపథ్యంలో భారత ప్రధాని తొమ్మిదేళ్ళ తర్వాత చైనా కూడా వెళ్ళనున్నారు.అప్పుడు సుంకాల మీద చర్చలు జరగవచ్చనిచెబుతున్నారు.రష్యా,చైనా,భారత్ కలిస్తే అమెరికాకు కష్టం అవుతుందని విశ్లేషకులు చెబుతున్నారు.ట్రంప్‌ను తిట్టిపోస్తున్న సొంత పార్టీలోనేతలు మరో వైపుట్రంప్ సుంకాల నిర్ణయం పట్ల సొంత దేశంలోనే వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. అక్కడి అమెరికా అధ్యక్షుడి సొంత పార్టీలో నేతలతో పాటూ ఆర్థికవేత్తలు, మాజీ అధికారులు కూడా తిట్టిపోస్తున్నారు.భారత్ తో తగవు పెట్టుకుని ట్రంప్‌చాలా పెద్దతప్పు చేస్తున్నారని చెబుతున్నారు.తన గోతిని తానేతవ్వుకుంటున్నారని.అమెరికా పతనానికి దారి తీస్తున్నారని ఆరోపిస్తున్నారు.అంతేకాదు సుంకాల వలన అమెరికాలోనే ధరలు ఎక్కువ అవుతాయని.మరింత ఆర్థికంగా పతనం అవుతుందని చెబుతున్నారు. దీని ప్రభావం అప్పుడే కనిపిస్తోంది కూడా. సుంకాల భారం తగ్గించుకోవడానికి అమెరికాలోని బడా >>2

## రాజన్న సిరిసిల్లలో యూరియా కోసం గంటల తరబడి బారులు తీరిన రైతులు



**రాజన్న సిరిసిల్ల, ఆగస్టు11:** జిల్లాలో రైతులు యూరియా కోసం పడుతున్న కష్టాలు ఈరోజు కూడా కొనసాగాయి.ముఖ్యంగా చందుర్తిమండల సహకార సంఘం కార్యాలయం వద్ద పరిస్థితి అత్యంత దుర్భరంగా మారింది.వారంరోజులుగా వరుసగా యూరియా కోసం వస్తున్న రైతులు, ఈరోజు కూడా ఉదయం నుంచిలైన్లో నిలబడ్డారు.కొంతమంది రైతులు తమ చెప్పులను లైన్లో పెట్టి స్థానాన్ని కాపాడుకుంటూ,ఇతర పనులు చేసుకుని తిరిగి వస్తున్నారు.ఇది రైతుల దైన్య పరిస్థితిని,యూరియా కొరత తీవ్రతను స్పష్టంగా చూపిస్తోంది.రైతులుచెబుతున్న మాటల్లోఆవేదన స్పష్టంగా కనిపిస్తోంది.వారంరోజుల నుండి వస్తున్నా యూరియా ఇవ్వడంలేదు.ఇవాళైనా ఇస్తారో లేదో తెలియదు"అని బాధతో చెబుతున్నారు. వర్షాలు కురిసిన ఈ సమయంలో పంటల పెరుగుదలకు నైట్రజన్ అత్యంత అవసరం.ప్రైవేటు ఎరువుల వ్యాపారులు లాభంకోసం అందుకే యూరియాపై డిమాండ్ ఎక్కువగాఉంది.అయితే సహకార సంఘాలవద్ద సరఫరా సరైన విధంగా జరగకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.ఈ పరిస్థితిని కొందరు ప్రైవేటు ఎరువుల వ్యాపారులు లాభం కోసం వాడుకుంటున్నారు. మండలంలో యూరియాను అధికధరలకు విక్రయిస్తూ రైతులనిరక్ష్య పరిస్థితిని దోచుకుంటున్నారని రైతులు ఆరోపిస్తున్నారు.ప్రభుత్వ రేటుకంటే ఎక్కువధర చెల్లించి కొనుగోలు చేసే పరిస్థితి రావడంవల్ల,పంటలఖర్చులు మరింత పెరుగుతున్నాయి.ఇది రైతులకు ఆర్థికభారంగా మారింది. దిగుబడులు తగ్గిపోతాయని రైతులు డిమాండ్ చేస్తున్నది ఒక్కటే మండల రైతాంగానికి >>2

## మైనర్ బాలిక పై అత్యాచారం..ఎక్కడంటే?



**డెహ్రాడూన్, ఆగస్టు11:** ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని హరిద్వార్ జిల్లాలో మానవత్వాన్ని సిగ్గుపడేలా చేసే ఘోర సంఘటన చోటుచేసుకుంది. రూర్కీ ప్రాంతంలో ఉన్న ఒక గ్రామంలో 14 ఏళ్ల మైనర్ బాలికపై ముగ్గురు యువకులు కలసి సామూహిక అత్యాచారం చేశారు.ఈ ఘటన గ్రామస్థులలోనే కాకుండా మొత్తం ప్రాంతంలో తీవ్ర ఆగ్రహాన్ని రేపింది.వివరాల్లోకి వెళ్తే–గ్రామానికి చెందిన ఒక వ్యక్తి,తనకు పరిచయం ఉన్న కుటుంబంలోని మైనర్ బాలికను ప్రలోభ పెట్టిబైక్ పై తీసుకువెళ్లాడు.అతను బాలికను గ్రామ సమీపంలోని గోశాల దగ్గర ఉన్న ఒక పాడుబడిన గదికి తీసుకెళ్లాడు. ఆ గదిలో ఇప్పటికే మరో ఇద్దరు యువకులు ఉన్నారు.ముగ్గురూ కలసి ఆబాలికపై లైంగిక దాడి చేశారు.వైద్యులు ఆమె పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు ఇంతలో,గ్రామంలోని కొంతమంది స్థానికులు ఏదో అనుమానం వచ్చి గది దగ్గరకు వచ్చారు.వారు తలుపు తట్టడం మొదలు పెట్టడంతో,నిందితులు భయపడి తప్పించుకునేందుకు ప్రయత్నించారు.ఈ క్రమంలో,ఆ ముగ్గురిలోఒకరు ఆ బాలికను పైకప్పు పైకి తీసుకెళ్లి కిందకువిసిరేశారు.దాంతో బాలిక తీవ్రంగా గాయపడింది.స్థానికులు వెంటనే బాలికను రక్షి ంచి జిల్లా ఆసుపత్రికి తరలించారు.గ్రామస్థులు ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇలాంటి అమానుష చర్యలకు పాల్పడిన నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠిన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు.కొంతమంది చూశారని మహిళలు, చిన్నారులు సురక్షితంగా ఉండేలా ప్రభుత్వం, పోలీసు శాఖ చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సంఘటన తర్వాత గ్రామంలో ఉద్రిక్తవాతావరణం నెలకొంది. శనివారం(ఆగస్టు 9) సాయంత్రం ఆలస్యంగా,బాధితురాలి కుటుంబం,గ్రామస్తులతో కలిసి ఫెరుపూర్ పోలీస్ పోస్ట్‌ను చుట్టుముట్టారు. పోలీసులపై తీవ్రంగా నిరసన తెలిపారు. ముగ్గురు యువకులు బాలికపై అత్యాచారం చేశారని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.బాలికను తీసుకెళ్లడం కొంతమంది చూశారని చెబుతున్నారు.వారి బైక్‌ను గమనించిన స్థానికులు వారిని వెంబడించి గదికి చేరుకున్నారు. గది గేటు తెరవమని నిందితుడిని అడిగిన వెంటనే,వారు బాలికను పైకప్పు నుండి కిందకు విసిరివేసి పారిపోయారు. ఈ కేసులో పత్రి పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్‌నమోదుచేసి,నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.లైటింగ్ వంటి భద్రతా చర్యలు చేపట్టడం అవసరం.

## హెచ్సిఎ అక్రమాలపై సిఐడికి ఆగని ఫిర్యాదులు




**హైదరాబాద్, ఆగస్టు 11:** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అక్రమాలపై సిఐడికి ఫిర్యాదుల పరంపర కొనసాగుతూనేవుంది.గత ఐపిఎల్ సీజన్లో హైదరాబాద్ సన్రైజర్స్ యాజమాన్యంతో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్మోహన్రావు గొడవలు పెట్టుకుందిమొదలుకుని వరుసగా హెచ్సిఎకు షాకులు తగులుతుండడం తెలిసిందే.హెచ్సిఎ అక్రమా లపై ఇంతకు ముందే విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ విభాగం విచారణ జరిపి భారీగా అక్రమాలు జరిగి నట్లు నిర్ధారించగా దీని తరువాత ఈ వ్యవహా రాలపై సిఐడి విచారణకు సర్కారు ఆదేశించడం విదితమే.ఈ క్రమంలో నెల రోజుల క్రితం హెచ్సిఎ అధ్యక్షుడు జగన్మోహన్ రావు సహా ఐదుగురు కార్యవర్గ సభ్యులను సిఐడి అరెస్టు చేసింది.ఈకేసు ఇంకా విచారణలో వుంది. కాగా తాజాగా హెచ్సిఎలో ఉపాధ్యక్షుడుగా వున్న దల్జీత్ సింగ్,జాయింట్ సెక్రటరీగా వున్న బసవ రాజుపై హెచ్సిఎ మాజీ కోశా ధికారి చిట్టి శ్రీధర్ సిఐడికి ఫిర్యాదు చేశారు. వీరిద్దరు మల్టీపుల్ క్లబ్ ఓనర్షిప్ ప్రయో జనాలతో హెచ్సిఎ ఎన్నికల్లో గెలుపొందారని చిట్టి శ్రీధర్ తనఫిర్యాదులో తెలిపారు.సిఐడితోపాటు హెచ్సిఎను ప్రస్తుతం పర్యవేక్షిస్తున్న అంబుడ్స్మన్కు కూడా ఆయన ఫిర్యాదు చేశారు.2022 వరకు కమర్షియల్ ట్యాక్సెస్ క్రికెట్ క్లబ్కు బసవరాజు ప్రాతినిథ్యం వహించారని శ్రీధర్‌తెలిపారు.ప్రభుత్వ ఉద్యోగం నుంచి పదవీవిరమణ తరువాత బసవరాజు దల్జీత్సింగ్ కుటుంబానికి చెందిన అమీర్పేట్ క్రికెట్ క్లబ్ ఉపాధ్యక్షుడుగా 2023లో బాధ్యతలు చేబట్టారని ఆయన తెలిపారు.అయితే దల్జీత్‌సింగ్ కుటుంబం ఆధ్వర్యంలో అమీర్పేట్ క్రికెట్‌క్లబ్, ఖాల్సా క్లబ్లు నడుస్తున్నాయని శ్రీధర్ తెలిపారు. గతంలో మల్టిపుల్ క్లబ్ ఓనర్ షిప్ ప్రయోజనాల కారణంగా 57 క్లబ్లపై జస్టిస్ లావు నాగేశ్వరరావు వేటువేశారని,ఇదే నిబంధనల ప్రకారం దల్జీత్సింగ్ కుటుంబానికి చెందిన క్లబ్లపైనా వేటువేయాలని శ్రీధర్‌కోరారు.ఈరెండు క్లబ్లనుంచి హెచ్సిఎ ఉపాధ్యక్షుడు,జాయింట్ సెక్రటరీ పోస్టులను >>2




## ఢిల్లీ షోరూమ్ లో టెస్లా ప్రారంభం

**న్యూఢిల్లీ, ఆగస్టు11:** ప్రపంచ ప్రఖ్యాత ఎలక్ట్రిక్ కార్ల తయారీసంస్థ టెస్లా,భారత్‌లో తనకార్యకలాపాలను వేగంగా విస్తరిస్తోంది.ముంబైలో తొలి షోరూమ్‌ను ప్రారంభించిన నెలరోజుల లోపే,సోమవారం దేశ రాజధాని ప్రాంతం (ఎన్‌సీఆర్)లో తన రెండవ షోరూమ్‌ను ప్రారంభించింది.ఢిల్లీలో ని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపంలో ఉన్న ఏరోసిటీలోని వరల్డ్‌మార్క్ 3 కాంప్లెక్స్‌లో ఈకొత్త షోరూమ్ ను ఏర్పాటు చేసింది.ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌గా ఈ షోరూమ్‌ను కేవలం కార్ల విక్రయ కేంద్రంగా కాకుండా,ఒక ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌గా తీర్చిదిద్దారు.ఇక్కడికి వచ్చే కస్టమర్లు టెస్లా మోడల్ వై ఎలక్ట్రిక్ ఎస్‌యూవీని దగ్గరగా పరిశీలించవచ్చు.కారు కొనుగోలు ప్రక్రియ,చార్జింగ్ ఆప్షన్ల గురించి పూర్తి వివరాలు తెలుసుకోవచ్చు. ఢిల్లీ,గురుగ్రామ్,నోయిడా సహా చుట్టుపక్కల ప్రాంతాల కస్టమర్లకు ఈకేంద్రంసేవలందించనుంది. పండుగల సీజన్‌కు ముందే భారత ప్రీమియం ఈవీ మార్కెట్లో బలమైన ముద్ర వేయాలనే వ్యూహంతో టెస్లా అడుగులు వేస్తున్నట్లుస్పష్టమవుతోంది.భారత మార్కెట్లో టెస్లామోడల్ వైను మాత్రమే విక్రయిస్తోంది.ప్రస్తుతం భారత మార్కెట్లో టెస్లా మోడల్ వైను మాత్రమే విక్రయిస్తోంది.ఇది రెండు వేరియంట్లలో అందుబాటులో ఉంది. స్టాండర్డ్ రియర్‌వీల్ డ్రైవ్ (ఆర్‌డబ్ల్యూడీ) వేరియంట్ ధర రూ.59.89లక్షలు కాగా,లాంగ్ రేంజ్ ఆర్‌డబ్ల్యూడీ వేరియంట్ ధర రూ.67.89లక్షలుగా (ఎక్స్ షోరూమ్) కంపెనీ నిర్ణయించింది.భారత్‌లో స్థానిక తయారీ యూనిట్ ఏర్పాటు పనితీరు విషయానికొస్తే, స్టాండర్డ్ మోడల్ ఒక్కసారి చార్జ్ చేస్తే 500 కిలోమీటర్ల రేంజ్ ఇస్తుందని,లాంగ్‌రేంజ్‌వేరియంట్ 622 కిలోమీటర్ల వరకు ప్రయాణిస్తుందని కంపెనీ చెబుతోంది.రెండు వేరియంట్ల గరిష వేగం గంటకు 201కిలోమీటర్లు.ఫాస్ట్‌చార్జర్ తోకేవలం 15నిమిషాల్లోనే స్టాండర్డ్ మోడల్ 238 కిలోమీటర్లు,లాంగ్ రేంజ్ మోడల్ 267 కిలోమీటర్ల రేంజ్‌ను >>2

## ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియాలో ఉద్యోగాలు!

>> అప్లికేషన్ ఫీజు రూ.300.అప్లై చేయాలంటే అధికారిక వెబ్‌సైట్‌ను ఓపెన్ చేసి, స్టెప్స్ ఫాలో అవ్వాలి.జీతం ఎంత ఉంటుందంటే?ఎంపికైన అభ్యర్థులకు ప్రాథమికంగా రూ.40,000 నుంచి రూ.1,40,000 వరకు జీతం ఉంటుంది.ఇది పోస్టు స్థాయిని బట్టి మారవచ్చు. దీని వల్లే ఈ ఉద్యోగాలకు పోటీ తీవ్రంగా ఉంటుంది.ఎగ్జామ్,ఎంపిక విధానం ఎలా ఉంటుంది?అభ్యర్థుల ఎంపికకు పరీక్ష నిర్వహిస్తారు.తరువాత డాక్యుమెంట్ వెరిఫికేషన్,మెడికల్ టెస్ట్ ఉంటుంది.ఎగ్జామ్ మోడ్, సిలబస్ వంటి వివరాలు అధికారిక నోటిఫికేషన్‌లో ఉండే అవకాశం ఉంది.మీ భవిష్యత్తుకు గేట్‌వే ఇదే కావచ్చు!ఇందులో అవకాశం పొందితే కేవలం జీతమే కాదు–స్థిరమైన భద్రతా ఉద్యోగం కూడా మీకోసం ఎదురు చూస్తుంది.ఇది దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన ప్రభుత్వ రంగ సంస్థ కావడం వల్ల భవిష్యత్తు నిశ్చింతగా ఉంటుంది.

## ఫాతిమా కాలేజ్ అందుకే కూల్చలేదు - భట్టి

>> నది సుందరీకరణ ప్రాజెక్టు గురించి కూడా మాట్లాడారు.ఈ ప్రాజెక్టులో భాగంగా ఇళ్లు కోల్పోయిన పేదలను ఆదుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.వారిని అన్ని రకాలుగా ఆదుకునేందుకు ఒక కార్యాచరణను రూపొందించినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ ప్రాజెక్టు వల్ల ప్రభావితమయ్యే ప్రజలకు మెరుగైన పునరావాసం కల్పించడమే తమ లక్ష్యమని భట్టి విక్రమార్క తెలిపారు.ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని భట్టి విక్రమార్క ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.మతపరమైన లేదా ఇతర రాజకీయ ప్రచారాలకు తావు లేకుండా,ప్రజలకు మేలు చేసే పనులకే తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు.ఫాతిమా కాలేజీ విషయంలో తీసుకున్న నిర్ణయం కూడా పేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకునే జరిగిందని,ఇది మానవీయ కోణం నుంచి చేసిన ఒక చర్య అని భట్టి వివరించారు.

## ఆగస్టు 27 నుంచి 50 శాతం సుంకాలు చెల్లించక తప్పదా?

>> కంపెనీలు భారత్ నుంచి సరుకు వద్దని చెబుతున్నారు.దీంతో అక్కడి వాల్ మార్ట్, టార్గెట్ ల్లాంటి వాటిల్లో ధరలు పెరుగుదల కనిపిస్తోంది.ట్రంప్ వీటని వెనక్కు తీసుకుంటారా లేదా? ఇక భరాత్ పై అదనపు సుంకాలు ఆగస్టు 27 నుంచి అమలు కానున్నాయి.అయితే ఇవి అమలు కావని..ట్రంప్ వీటని వెనక్కు తీసుకుంటారని ప్రపంచ ఆర్థిక వేత్తలు చెబుతున్నారు.పాక్ ఆర్థిక వేత్త ఒకరు కూడా ఇదే మాట చెప్పారు. ఈ లోపునే అమెరికా అధ్యక్షుడు ట్రంప్, రష్యా అధ్యక్షుడు పుతిన్ భేటీ కానున్నారు.ఆగస్టు 15న వీరిద్దరూ అలస్కాలో కలవనున్నారు.ఈ భేటీలో రష్యా, ఉక్రెయిన్ మధ్య కాల్పుల విరమణ,శాంతి ఒప్పందంపై చర్చించనున్నారు. ఇందులో కనుక ట్రంప్ సక్సెస్ అయి రష్యా కాల్పుల విరమణకు అంగీకరిస్తే..అదనపు సుంకాల నిర్ణయాన్ని అమెరికా అధ్యక్షుడు వెనక్కు తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. భారత్ కూడా దీనిపై ఆశాభావం వ్యక్తం చేస్తోంది.

## నిబంధనలకు విరుద్ధంగా పోలింగ్ కేంద్రాలు

>> అంటూ స్టేషన్ల లోనే రోజంతా నిర్భంధించడం చేస్తున్నారు. ఆఖరికి వైయస్ఆర్సీపీకి చెందిన ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, మరో నాయకుడు వేల్పుల రాములపై మారణాయుధాలతో దాడులు చేయడం,వారి వాహనాలపై పెట్రోల్పోసి నిప్పంటించేందుకు తెగబడటం చూస్తుంటే ఈ ఎన్నికపై అధికార తెలుగుదేశం ఎంతగా భయపడుతుందో అర్థమవుతోంది.అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ తన పద్నాలుగు నెలల పాలనను చూపి ఈ ఎన్నికల్లో ఓట్లు అడిగే సాహసం చేయలేకపోతోంది.ప్రజలు పెద్ద ఎత్తున ఛీ కొడతారనే భయంతోనే ఉన్మాదంతో తన పార్టీ కార్యకర్తలను,రౌడీమూకలను ప్రతిపక్ష పార్టీ పైకి ఉసికొల్పుతోంది.తప్పులు చేసిన అధికారులపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలి.నిస్పక్షపాతంగా వ్యవహరించాల్సిన ఎన్నికల కమిషన్ స్పందించకపోతే ప్రజాస్వామ్య మనుగడే ప్రశ్నార్థకం అవుతోంది.బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని పక్కకు పెట్టి, రెడుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్న నేపథ్యంలో ఎన్నికల కమిషన్ వంటి వ్యవస్థలు చిత్తశుద్ధితో పనిచేయకపోతే అరాచకం మాత్రమే మిగులుతుంది.కమిషనర్ కూడా పరిశీలిస్తామని చెప్పారు. ఇక్కడ కూడా న్యాయం జరగకపోతే న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని కూడా చెప్పడం జరిగింది.

## బారులు తీరిన రైతులు

>> సరిపడా యూరియాను వెంటనే సరఫరా చేయాలి.సమయానికి ఎరువు అందకపోతే పంటల పెరుగుదల దెబ్బతింటుందని,దిగుబడులు తగ్గిపోతాయని వారు చెబుతున్నారు.యూరియా కొరత కొనసాగితే పంటలపై ప్రతికూల ప్రభావం తప్పదని, చివరికి రైతుల ఆదాయం కూడా తగ్గిపోతుందని వారు ఆందోళన చెందుతున్నారు.

## ఢిల్లీ షోరూమ్ లో టెస్లా ప్రారంభం

>> తిరిగి పొందగలవని టెస్లా వివరించింది. అయితే, భారత్‌లో స్థానిక తయారీ యూనిట్ ఏర్పాటు లేదా ఇతర మోడళ్ల విడుదలపై కంపెనీ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.

## సినీ ప్రముఖులతో ఏపీ ప్రభుత్వం భేటీ



**విజయవాడ, ఆగస్టు11:** ఆంధ్రప్రదేశ్ సినిమాటోగ్రఫీ శాఖమంత్రి కందుల దుర్గేశ్‌తో టాలీవుడ్‌ఫిలింఛాంబర్ అసోసియేషన్ ప్రముఖులు ఈరోజు కీలకభేటీ కానున్నారు.ఈసమావేశం ఏపీ రాజధాని వెలుగుల సచివాలయంలో ఈ మధ్యాహ్నం జరుగనుంది.సినీ రంగంలో ప్రస్తుతం నెలకొన్న పలు సమస్యలపై, ముఖ్యంగా ఫిలింఫెడరేషన్ స్ట్రైక్,సినీ కార్మికుల సమస్యలపై విస్తృతంగా చర్చించేందుకు ఈ భేటీ ఏర్పాటు చేశారు.తెలుగు సినిమా పరిశ్రమకు చెందిన ప్రముఖ నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు,స్టూడియో యజమానులు ఈ సమావేశానికి హాజరుకానున్నారు. హైదరాబాద్ నుండి ప్రత్యేక విమానంలో నాగవంశీ,బన్నీ వాసు సహా పలువురు సినీ ప్రముఖులు గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు.కొన్ని రోజులుగా షూటింగ్‌లలో అంతరాయం అక్కడి నుండి రోడ్డుమార్గం ద్వారా నేరుగా సచివాలయానికి వెళ్లారు.ఈ సమావేశంలో పాల్గొనబోయే వారిలో దిల్‌రాజు,కేఎల్‌నారాయణ,మైత్రి మూవీ మేకర్స్ రవిబాబు,పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ విశ్వప్రసాద్,సిట్‌డౌన్ షెడ్యూల్స్‌లో కీలక పాత్ర పోషిస్తున్న సాహు గారపాటి,చెర్రీ, తెలుగు ఫిలిం ఛాంబర్ అధ్యక్షుడు భరత్ చౌదరి,వైజయంతి మూవీస్ తరఫున స్వప్న దత్, ప్రముఖ నిర్మాత దానయ్య,బీవీఎస్ఎన్ ప్రసాద్ తదితరులు ఉన్నారు. ఫిలిం ఫెడరేషన్ స్ట్రైక్ కారణంగా గత కొన్ని రోజులుగా షూటింగ్‌లలో అంతరాయం ఏర్పడింది. సినిమా విడుదల తేదీలు వాయిదా పడటం, ఆర్థిక నష్టాలు, కార్మికుల వేతన సమస్యలు పరిశ్రమను ఇబ్బందుల్లోకి నెట్టాయి. ఈ నేపథ్యంలో, ప్రభుత్వం జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరించాలనే ఆకాంక్షతో టాలీవుడ్ ప్రముఖులు ఈ సమావేశానికి హాజరుకానున్నారు

## క్రిస్టల్ ప్యాలెస్ ఉత్కంఠ విజయం - లివర్‌పూల్‌పై పెనాల్టీ షూటౌట్ గెలుపు




**వెంబ్లీ, ఆగస్టు11:** మ్యాచ్ ఉత్కంఠభరిత ప్రారంభం వెంబ్లీ స్టేడియంలో ఆదివారం జరిగిన ఈ మ్యాచ్‌లో రెండు జట్లు దూకుడుగా ఆరంభించాయి. లివర్‌పూల్ తరఫున హ్యూగో ఎకిటికే మరియు ఫ్లోరియన్ విర్ట్జ్ తొలి అర్ధభాగంలో గోల్ చేసి జట్టుకు ఆధిక్యం ఇచ్చారు.క్రిస్టల్ ప్యాలెస్ సమాధాన దాడి వర్జిల్ వాన్ డిజ్క్ చేసిన ఫౌల్ కారణంగా మాటేటా పెనాల్టీ గోల్ సాధించి స్కోరును సమం చేశాడు. అయితే వెంటనే ఫ్రింపాంగ్ లివర్‌పూల్‌కు మరోసారి ఆధిక్యం అందించాడు.చివరి క్షణాల్లో ఈక్వలైజర్ రెండవ అర్ధభాగంలో సర్ గోల్ చేయడంతో క్రిస్టల్ ప్యాలెస్ మ్యాచ్‌ను మళ్లీ సమం చేసింది. ఇరు జట్లు గెలుపు కోసం పోరాడినా, నిర్ణయం షూటౌట్‌లోకి వెళ్లింది.పెనాల్టీ షూటౌట్‌లో ప్యాలెస్ ఆధిపత్యం పెనాల్టీలలో డీన్ హెండర్సన్ అద్భుతంగా ఆడి 32 తేడాతో క్రిస్టల్ ప్యాలెస్‌కు కమ్యూనిటీ షీల్డ్‌ను అందించాడు. త్వరలోనే, వర్జిల్ వాన్ డిజ్క్ ఫౌల్ తర్వాత మాటేటా స్కోరును సమం చేశాడు. కానీ ఫ్రింపాంగ్ తొలి అర్ధభాగంలో లివర్‌పూల్‌కు మళ్లీ ఆధిక్యాన్ని అందించాడు. రెండవ అర్ధభాగంలో, క్రిస్టల్ ప్యాలెస్ సర్ ద్వారా ఆలస్యంగా ఈక్వలైజర్‌ను సాధించగలిగింది.షూటౌట్‌లో, ప్యాలెస్ విజయానికి పరుగెత్తడంతో డీన్ హెండర్సన్ ఆధిపత్యం చెలాయించాడు.ప్రపంచంలో మొట్టమొదటి క్లబ్ ఏది? అంతర్జాతీయ అసోసియేషన్ ఫుట్‌బాల్ పాలక మండలి మరియు షెఫీల్డ్ "ప్రపంచంలోని పురాతన ఫుట్‌బాల్ క్లబ్"గా గుర్తించినప్పటికీ,క్లబ్ 1863లో నీతిలో చేరినప్పటికీ,అది షెఫీల్డ్ నియమాలను ఉపయోగించడం కొనసాగించింది.షెఫీల్డ్ 1877 వరకు అధికారికంగా అసోసియేషన్ ఫుట్‌బాల్‌ను స్వీకరించలేదు.

## ఉగ్ర శిబిరాల పై భారత్ దాడి..వీడియో విడుదల




**న్యూఢిల్లీ, ఆగస్టు11:** పహల్గామ్‌లో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు చేసిన ఉగ్ర దాడిలో పలువురు అమాయకులు మరణించిన విషయం తెలిసిందే.దానికి ప్రతికారంగా ఇండియన్ ఆర్మీ మే నెలలో ఆపరేషన్ సిందూర్ ప్రారంభించిన విషయం తెలిసిందే.ఈ ఆపరేషన్‌లో భాగంగా పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ (పీవోకే)లోని పలు ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసింది.. భారత్ ఆపరేషన్ సిందూర్ దెబ్బకు పాకిస్తాన్ కాళ్ల బేరానికి రాకతప్పలేదు. కొన్ని గంటల్లోనే తీవ్ర నష్టానికి గురైన పాకిస్థాన్ భారతే యుద్ధం వద్దని దిగువచ్చింది విజయం మనదే అంటూ.ఆదేశ ప్రజలను నమ్మించే ప్రయత్నం చేసింది.అంతేకాదు పాక్‌ఆర్మీ అధికారులతో కలసి విందు సైతం చేసుకుంది. అయితే,తాజాగా ఆపరేషన్ సిందూర్‌లోభాగంగా జరిగిన దాడికి సంబంధించిన వీడియోను భారత వైమానిక దళం (ఐఎఫ్) విడుదల ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన ఎక్స్ (ట్విట్టర్)లో పోస్ట్ చేయబడిన 5నిమిషాల వీడియోలో మొదట ఏప్రిల్ 22న జరిగిన పహల్గామ్ ఉగ్రదారికి సంబంధించిన వార్తాపత్రికల క్లిప్పింగ్‌లను ప్రదర్శించింది.పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయారు.ఆ తర్వాత ప్రధానమంత్రి నరేంద్రమోడీ, రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయభద్రతా సలహాదారు అజిత్ దోవల్,చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ తదితరులు త్రివిధదళాల అధిపతులతో ఉన్నత స్థాయిసమావేశం నిర్వహిస్తున్నట్లు వీడియోలో చూపించారు.ఇక,ఆ తర్వాత ఆపరేషన్ సిందూర్ అనే టెక్స్ట్ తో నల్లని బ్యాక్‌గ్రౌండ్ కనిపించింది.తర్వాత "భారత వైమానిక దళం ఖచ్చితత్వంతో,వేగంతో,సంకల్పంతో స్పందించింది" అని రాసింది.ఉగ్రవాద శిబిరాలకు సంబంధించిన క్లిప్‌లు,చిత్రాలు ఇక,ఆ తర్వాత పాకిస్తాన్, పీఓకేలోని ఉగ్రవాద స్థావరాలపై భారత యుద్ధ విమానాలు జరిపిన వైమానిక దాడులను చూపించింది. భారత వైమానిక దళ ధ్వంసం చేసిన ఉగ్రవాద శిబిరాలకు సంబంధించినక్లిప్‌లు,చిత్రాలను కూడా ఇందులో పొందుపరిచింది.1971లో పాకిస్తాన్‌తో జరిగిన యుద్ధంలో భారతయుద్ధ విమానాలు ఎలా పనిచేశాయో కూడా ఈవీడియోలో చూపించడం గమనార్హం. 2019లో పుల్వామా దాడికి ప్రతిస్పందనగా కార్గిల్ యుద్ధం, భారతదేశం జరిపిన దాడులను కూడా ఇందులో ప్రస్తావించారు. ఆకాశం చీకటిగా మారి, భూమి లేదా సముద్రంలో ప్రమాదం పొంచి ఉన్నప్పుడు,ఒక శక్తి పైకి లేస్తుంది. విశాలమైనది, నిర్భయమైనది మరియు ఖచ్చితమైనది అదే భారత వైమానిక దళం," అని వాయిస్ ఓవర్‌లో వివరించింది.100 మందికి పైగా ఉగ్రవాదులను హతమార్చాయి..పహల్గామ్ దాడితో సరిహద్దు ప్రాంతాలను కనుగొన్న తర్వాత భారత సాయుధ దళాలు మే 7న ఆపరేషన్ సిందూర్‌ను ప్రారంభించాయి.వారు పలు ఉగ్రవాద శిబిరాలపై దాడి చేసి 100 మందికి పైగా ఉగ్రవాదులను హతమార్చాయి.ఆ తరువాత పాకిస్తాన్ భారీ క్షిపణి,డ్రోన్ దాడిని ప్రారంభించింది,అప్రమత్తమైన భారత్‌దాన్ని విజయవంతంగా తిప్పికొట్టింది. ప్రతీకారంగా, భారతదళాలు పాకిస్తాన్‌లోని వైమానిక స్థావరాలపై దాడి చేశాయి.దీంతో,వణికిపోయిన పాక్.కాళ్ల బేరానికి రావడం మే 10న జరిగిన కాల్పుల విరమణతో యుద్ధం ముగిసిన విషయం విదితమే.కాగా,ఆపరేషన్ సిందూర్ సమయంలో ఐదు పాకిస్తాన్ యుద్ధ విమానాలను మరియు ఒక పెద్ద విమానాన్ని కూల్చివేసిందని ఈ మధ్యే ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ ప్రకటించిన విషయం తెలిసిందే.సైనికసిబ్బందితో పాటు నిరాయుధ పౌరులను కూడా లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న అసమాన యుద్ధానికి క్రమాంకనం చేసినసైనిక ప్రతిస్పందనగా ఆపరేషన్ సిందూర్ ఉద్భవించింది.2025 ఏప్రిల్‌లో పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడి ఈమార్పుకు భయంకరమైన గుర్తుగాపనిచేసింది. ప్లాన్ చేయడానికి ఉపయోగించే ఉగ్రవాద శిక్షణా శిబిరాలు మరియు స్టేజింగ్ ప్రాంతాలను నిర్మూలించడం లక్ష్యంగా పెట్టుకుంది.

## రజనీకాంత్ కి నేను పెద్ద అభిమానిని



**న్యూఢిల్లీ, ఆగస్టు11:** తమిళసూపర్ స్టార్ రజనీకాంత్ ప్రతి కొత్త సినిమా విడుదలే ఒక పండుగలా మారిపోతుంది.ఇప్పుడు ఆయన తాజాచిత్రం కూలి" ఆగస్టు14న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుండటంతో అభిమానుల్లో ఆనందం అలముకుంది.ఈ సినిమా రాబోతుందనే వార్త వచ్చిన నాటి నుంచే రజనీ అభిమానులు సోషల్ మీడియాలో,థియేటర్ల వద్ద ప్రత్యేక హంగామా చేస్తూఉంటారు.అదే పరిస్థితి ఇప్పుడు కూడా కనిపిస్తోంది.ఈసినిమా పై భారీఅంచనాలకు ప్రధానకారణం దర్శకుడు లోకేష్ కనగరాజ్. ఖైదీ,విక్రమ్ వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలను తెరకెక్కించిన లోకేష్,రజనీతో కలిసి పనిచేస్తున్నాడంటే అభిమానుల్లో ఉత్సాహం మరింత ఎక్కువకావడం సహజం.ఆయన రూపొందించిన యాక్షన్ సన్నివేశాలు,సస్పెన్స్,మాస్ ఎలిమెంట్స్ ఈసినిమాలో కూడాపుష్కలంగా ఉంటాయనిటాక్.కూలి టికెట్ బుకింగ్స్ ఇప్పటికే ఊహించని స్థాయిలో సాగుతున్నాయి.చెన్నైతో పాటుపలు నగరాల్లో మొదటిరోజు అన్ని షోలు సోల్డ్ అవుట్ అయ్యాయి.రజనీక్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు తమిళనాడులో తెల్లవారుజామున ప్రత్యేక ప్రదర్శనలకు నిషేధం ఉండటంతో,అనేక మంది అభిమానులు పొరుగు రాష్ట్రాలకు వెళ్లి ఫస్ట్ షో చూడాలని ప్లాన్ చేస్తున్నారు.ఏపీ,కేరళ, కర్ణాటక రాష్ట్రాల్లో ఇప్పటికే రజనీ సినిమాకు ప్రత్యేక ప్రదర్శనలు ఏర్పాటు చేసే పనులు మొదలయ్యాయి.రజనీ క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.ఆయనకు సాధారణ ప్రేక్షకుల నుంచి రాజకీయ నాయకులు,సినీ తారలు వరకు కోట్లాది మంది అభిమానులు ఉన్నారు.బాలీవుడ్‌లో కూడా రజనీకాంత్ అభిమానుల సంఖ్య ఎక్కువే.ప్రముఖ క్రికెటర్ సంజు శాంసన్ కూడా రజనీకి వీరాభిమాని కావడం విశేషం.కేరళలో పుట్టి పెరిగిన సంజు,చిన్నప్పటి నుంచే రజనీ సినిమాలు చూసి పెరిగాడు.క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ నిర్వహించిన ఓ ఇంటర్వ్యూలో రజనీకాంత్‌పై తన అభిమానం గురించి సంజు శాంసన్ మాట్లాడాడు.నాకు రజనీ అంటే ఎంత ఇష్టమో దీనిని బట్టి అర్థం చేసుకోండి ఒకసారి ఐర్లాండ్‌లో క్రికెట్ మ్యాచ్ ఆడుతున్నప్పుడు,మరుసటి రోజు తనకుఒకముఖ్య మైనమ్యాచ్ ఉన్నప్పటికీ,రజనీకాంత్ సినిమా విడుదలై నందున ఒంటరిగా సినిమా చూడటానికి వెళ్లినట్లు సంజు శాంసన్ తెలిపాడు.డబ్లిన్‌లో థియేటర్ ఎక్కడుందో వెతికి,టికెట్ కొనుక్కుని సినిమా చూసి వచ్చినట్లు చెప్పాడు.నాకు రజనీ అంటే ఎంత ఇష్టమో దీనిని బట్టి అర్థం చేసుకోండి" అని సంజు శాంసన్ (అన్నాడు.నేను పెద్ద రజనీ అభిమానిని.ఆయన సినిమా విడుదలైన మొదటి రోజే చూసేస్తాను.ఒకసారి మేము ఐర్లాండ్లో క్రికెట్ ఆడటానికి వెళ్లాం.మరుసటి రోజు నాకు క్రికెట్ మ్యాచ్ ఉంది.కానీ ఆ రోజు రజనీ సినిమా విడుదలైంది. నేను సినిమా చూడాలనే ఉద్దేశంతో హోటల్ నుండి బయలుదేరి ఒంటరిగా వెళ్ళిపోయాను.డబ్లిన్లో థియేటర్ ఎక్కడ ఉందో వెతికి, అక్కడ రజనీసినిమా ఆడుతుందోలేదో తెలుసుకుని,టికెట్ తీసుకుని సినిమా చూసి వచ్చాను. అప్పుడు మీరు అర్థం చేసుకోండి, నాకు రజనీ అంటే ఎంత ఇష్టమో" అని సంజు శాంసన్ చెప్పాడు. కూలి సినిమాపై అభిమానుల మధ్య అంచనాలు పెరిగిన సమయంలో సంజు శాంసన్ చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## చరిత్ర సృష్టించిన టీమ్ డేవిడ్




**డార్విన్, ఆగస్టు11:** ఆస్ట్రేలియా విధ్వంసకర బ్యాటర్ టీమ్ డేవిడ్ తన అద్భుతమైన ప్రదర్శనతో అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో అరుదైన ఘనత సాధించాడు.సౌతాఫ్రికా తో ఆదివారం డార్విన్ వేదికగా జరిగిన మూడు టీ20ల సిరీస్‌లోని తొలి మ్యాచ్‌లో ఆయన ఆడిన ఇన్నింగ్స్ కేవలం ఆసీస్ జట్టుకు విజయాన్ని అందించడమే కాదు, వ్యక్తిగత రికార్డులను కూడా కొత్త ఎత్తుకు చేర్చింది. ముఖ్యంగా, ఒక అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌లో సౌతాఫ్రికా జట్టుపై అత్యధిక సిక్స్‌లు బాదిన ఆస్ట్రేలియా ఆటగాడిగా తన పేరు చరిత్రలో నిలిపాడు.ఈ క్రమంలో టీమ్ డేవిడ్, ఆస్ట్రేలియా మాజీ డాషింగ్ ఓపెనర్ డేవిడ్ వార్నర్ పేరిట ఉన్న 16 ఏళ్ల రికార్డును బద్దలు కొట్టాడు.2009లో వార్నర్ సౌతాఫ్రికాపై ఆడిన మ్యాచ్‌లో ఎక్కువ సిక్స్‌లు బాదిన రికార్డు అప్పటి వరకు ఎవరికీ అందని లక్ష్యంగా ఉండేది.అయితే, ఈసారి టీమ్ డేవిడ్ తన అగ్నిపర్వతం లాంటి బ్యాటింగ్‌తో ఆ రికార్డును చిదిమేశాడు.ఈ క్రమంలోనే అతను వార్నర్ రికార్డ్‌ను బ్రేక్ చేశాడు ఆయన కేవలం సిక్స్‌లు మాత్రమే కాకుండా,ఫోర్లతో కూడా ఇన్నింగ్స్‌ను రుచికరంగా మలిచాడు. 52 బంతుల్లో 4 ఫోర్లు, 8 సిక్స్‌లతో 83 పరుగులు సాధించి,తన విధ్వంసక ఆటతీరును మరోసారి రుజువు చేశాడు.ఈ మ్యాచ్‌లో టీమ్ డేవిడ్ 52 బంతుల్లో 4 ఫోర్లు,8 సిక్స్‌లతో 83 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఈ క్రమంలోనే అతను వార్నర్ రికార్డ్‌ను బ్రేక్ చేశాడు. డేవిడ్ వార్నర్ 2009లో సౌతాఫ్రికాతో జరిగిన టీ20 మ్యాచ్‌లో 6 సిక్స్‌లు కొట్టాడు.తాజా మ్యాచ్‌లో టీమ్ డేవిడ్ 8 సిక్స్‌లు కొట్టడం ద్వారా ఆ రికార్డ్‌ను అధిగమించాడు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత 20 ఓవర్లలో 178 పరుగులకు ఆలౌటైంది.టీమ్ డేవిడ్(83)తో పాటు కామెరూన్ గ్రీన్(13 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 35) మాత్రమే రాణించారు.



## సాగర్ ఎడమకాలువకు గండి - గేట్లు మూసివేసి నీళ్లు వదిలారు

నీటిపారుదల శాఖ అధికారులు కళ్లు మూసుకున్నారు ఎడమకాలపై దించి ఉన్న గేట్లను ఎత్తకుండానే నీటిని విడుదల చేయడంతో ఒక్కసారిగా కాలువ గండిపడి వందలాది ఎకరాల్లో సాగులో ఉన్నవరి పంటకు నష్టం జరిగింది వేంసూరుమండలం కుంచపర్తి వద్ద ఆదివారం తెల్లవారుజామున ఈ సంఘటన చోటుచేసుకుంది ఎగువన కురుస్తున్న వర్షాలకు నాగార్జునసాగర్ జలాశయం నిండిపోవడంతో పాలేరు రిజర్వాయర్కు నీటిని విడుదల చేశారు దీంతో పాలేరు రిజర్వాయర్ నుంచి నీటిని ఇటీవల సాగర్ ఎడమ ప్రధాన కాలువకు వదిలారు మంత్రులు అట్టహాసంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు కానీ అధికారులు నిరక్ష్యం వహించడం వలన కనీసం నీళ్ళు వదిలే సమయంలో కాలువలను పరిశీలించి ఎక్కడెక్కడ గేట్లున్నాయి వాటి పరిస్థితి ఏంది అనే విషయాన్ని కూడా పరిశీలించక పోవడంతో సాగర కాలువకు గండి పడింది ఈ సంఘటన పూర్తిగా ఇరిగేషన్ శాఖ అధికారుల నిరక్ష్యంగానే చెప్పుకోవచ్చు వరి నాట్లు వేసే సమయంలో ప్రధాన కాలువకు గండిపడటంతో ఈ ప్రాంతంలో రైతాంగం ఆందోళన చెందుతున్నారు అంతేగాక వందలాది ఎకరాల్లో వేసిన వరి పైరు కొట్టక పోయింది సత్వరమే గండిని పూడ్చి నీటిని తిరిగి విడుదల చేయాలని ఆయకట్టు రైతులు కోరుకుంటున్నారు అలాగే గత దశాబ్ద కాలంగా సాగరు ఎడమ ప్రధాన కాలువకు ఎలాంటి మరమత్తులు చేయలేదు.దీంతో కాలువపై ఉన్న యూటలు మేజర్లు మైనర్లు ఆనవాళ్లు కోల్పోయి నీటి ప్రవాహానికి ఆటంకంగా మారాయి ప్రధాన కాలువ చెట్లు ముళ్లపొదలతో నిండిపోయిందిదీంతో కాలువల్లోనీరు సక్రమంగా ప్రవహించడం లేదు ఒకవైపు కాలువల పరిస్థితి ఇలా ఉంటే అధికారులు నీళ్లు వదిలి కళ్ళు మూసుకొని ఉండటంతో గండి పడింది నీళ్లు విడుదల చేసే సమయంలో కాలువపై ఎక్కడెక్కడ మేజర్లు ఉన్నాయి ఎక్కడెక్కడ మైనర్లు ఉన్నాయి ఎక్కడెక్కడ లాక్కులు ఉన్నాయనే విషయాన్ని కూడా పరిశీలించకుండా విడుదల చేయటం అధికారుల నిరక్ష్య నిరక్ష్యాన్లికి పరాకాష్టగా చెప్పుకోవచ్చు నీటిపారుదల అధికారులు ఇంతటి నిరక్ష్యతో రైతులు తీవ్రంగా నష్టపోయారు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకొని కాలువకు తక్షణమేనీటిని విడుదల చేయాలని గండి పడిన కాల్వకు మరమ్మత్తులు పూర్తి చేయాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.



## హైదరాబాద్‌లో గ్రాండ్ ప్రీరిలీజ్ ఈవెంట్

**టాలీవుడ్, ఆగస్టు11:** ఎన్టీఆర్ భావోద్వేగ జ్ఞాపకం: తొలి అభిమాని ముజీబ్ అహ్మద్ హైదరాబాద్‌లో:ఆగస్టు 10,2025న జరిగిన వార్ 2 ప్రీరిలీజ్ ఈవెంట్‌లో ఎన్టీఆర్ తన 25 ఏళ్ల సినీ ప్రస్థానంలో తొలి అభిమాని ముజీబ్ అహ్మద్ గురించి భావోద్వేగం తో మాట్లాడారు. 2000లో నిన్ను చూడాలని సినిమా ప్రారంభోత్సవానికి ముందు,మెహదీపట్నంలోని రెంటెడ్ ఆఫీసులో ముజీబ్ తన అభిమానాన్ని వ్యక్తం చేశారని,అప్పటి నుంచి తనతోనే ఉన్నారని ఎన్టీఆర్ చెప్పుకొచ్చారు.ఒక్క సినిమా రిలీజ్ కాకముందే నన్ను అభిమానించిన ముజీబ్ నా తొలి ఫ్యాన్,అని ఆయన ఎమోషనల్‌గా తెలిపారు.నిన్ను చూడాలని తో మొదలైన ప్రస్థానం ఎన్టీఆర్ తన కెరీర్ 2000లో నిన్ను చూడాలని సినిమాతో ప్రారంభమైందని,దివంగత రామోజీరావు గారు తనను పరిచయం చేశారని గుర్తు చేసుకున్నారు. ఈ సినిమా ప్రారంభోత్సవంలో తల్లిదండ్రులు తప్ప ఎవరూ లేని సమయంలో ముజీబ్ అహ్మద్ తన అభిమానాన్ని చాటడం ఆయనకు మరపురాని జ్ఞాపకంగా నిలిచింది.హైదరాబాద్‌లో గ్రాండ్ ప్రీరిలీజ్ ఈవెంట్‌యశ్ రాజ్ ఫిల్స్ బ్యానర్‌పై ఆదిత్య చోప్రా నిర్మిస్తున్న వార్2 ప్రీరిలీజ్ ఈవెంట్ హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది.ఎన్టీఆర్,హృతిక్ రోషన్‌ల తో పాటు దర్శకుడు అయాన్ ముఖర్జీ,నిర్మాతలు సూర్య దేవరనాగవంశీ,దిల్‌రాజు,దర్శకుడుత్రివిక్రమ్ శ్రీనివాస్ హాజరయ్యారు.సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ ఈవెంట్‌ను నిర్వహించగా,నాగవంశీకి ఎన్టీఆర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. హృతిక్ రోషన్‌తో ఎన్టీఆర్ కెమిస్ట్రీ ఈవెంట్‌లో హృతిక్ రోషన్ ఎన్టీఆర్‌ను వన్‌టేక్ ఫైనల్‌టేక్ స్టార్‌గా ప్రశంసిస్తూ,ఆయన నుంచి 100 కమిట్‌మెంట్ నేర్చుకున్నానని చెప్పారు. ఇద్దరి మధ్య డ్యాన్స్ ఫేస్‌ఆఫ్‌తో కూడిన జనాబ్‌ఎఆలీ పాట ఈవెంట్‌లో హైలైట్‌గా నిలిచింది.వార్ 2:ఆగస్టు 14న గ్రాండ్ రిలీజ్ అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో రూపొందిన వార్ 2 యశ్‌రాజ్ స్పై యూనివర్స్‌లో భాగం.ఈ చిత్రంలో ఎన్టీఆర్ విక్రమ్ పాత్రలో బాలీవుడ్ డెబ్యూ చేస్తుండగా,హృతిక్ రోషన్ మేజర్ కబీర్ ధలివాల్‌గా, కియారా అద్వానీ కావ్య లూథ్రాగా నటిస్తున్నారు.స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 14,2025న హిందీ,తెలుగు,తమిళ భాషల్లో ఈ చిత్రం విడుదలవుతోంది.సినిమాపై అంచనాలు వార్2 లో హృతిక్‌ఎన్టీఆర్ మధ్య యాక్షన్,డ్యాన్స్ ఫేస్‌ఆఫ్‌లు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయి.ప్రీతమ్ స్వరాలు,అమితాబ్ భట్టాచార్యసాహిత్యంతో జనాబ్‌ఎఆలీ పాట థియేటర్‌లో మాత్రమే చూడగలిగేలా రూపొందింది. ఈవెంట్‌లో విడుదలైన ప్రచార చిత్రాలు సినిమాపై అంచనాలను భారీగా పెంచాయి.

